# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి



మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట


శుక్రవారం 24 జనవరి 2025


## ఇందిరమ్మ ఇండ్లు మంజూరు లో ఇండ్లు లేని
# నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత

*: దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్య , కుటుంబ సంక్షేమ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి*



- ✦ నేరెడిగుంట గ్రామ సభకు కలెక్టర్, అదనపు కలెక్టర్ లతో కలిసి హాజరైన మంత్రి.
- ✦ 1994 లో కొనుగోలు చేసిన 5 ఎకరాల్లో పది రోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల కాలనీ ఏర్పాటుకు శంకుస్థాపన.


మిగతా 4లో


## ప్రభుత్వ భవనాల నిర్మాణం కొరకు స్థల పరిశీలన
## : కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...ప్రభుత్వ భవనాల నిర్మాణం కొరకు స్థల పరిశీలన చేయడం జరిగిందని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.గురువారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా అల్లాదుర్గ్ మండలంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించి సంబంధిత రెవెన్యూ యంత్రాంగంతో కలిసి ప్రభుత్వ భవనాల నిర్మాణం కొరకు స్థలాలను పరిశీలించారు. క్షేత్రస్థాయిలో ఏవైతే అనుకూలంగా ఉంటాయో వాటిని గుర్తించి నివేదికలు తయారుచేసి దానికి అనుగుణంగా చర్యలు చేపడతామన్నారు. అల్లాదుర్గ్ మండల కేంద్రంలో ఎస్ టి ఓ ఆఫీస్ , ఫైర్ స్టేషన్ , ఐసిడిఎస్ , ఎంపీడీవో కార్యాలయం, గురుకులం, ఐ.టి.ఐ ప్రభుత్వ భవనాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అల్లాదుర్గ్ తాసిల్దార్ డి మల్లయ్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్ సందీప్, సర్వేయర్ రాజు సంబంధిత ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా
## తెలంగాణ పోలీస్ పనిచేస్తుందని రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ తెలిపారు






మిగతా 5 లో


## సీఎం ఫోటో పెట్టని ఎమ్మెల్యే మాకొద్దు..



- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలి
- పటాన్ చెరు లో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం.
- మహిపాల్ రెడ్డి డౌన్ డౌన్, గో బ్యాక్, సేవ్ కాంగ్రెస్ నినాదాలతో నిరసన చేపట్టిన కాంగ్రెస్ శ్రేణులు.
- పటాన్ చెరులో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తున్నాడంటూ ఆవేదన.
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేసీఆర్ ఫోటో తీసేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో పెట్టిన కాంగ్రెస్ కార్యకర్తలు.
- పటాన్ చెరు జాతీయ రహదారిపై కాంగ్రెస్ శ్రేణుల నిరసన


మిగతా 8లో


# ఫిబ్రవరిలో ఇందూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీ



సిద్దిపేట:మేజర్ న్యూస్: ఇందూర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థులతో ఇందూర్ ప్రీమియం లీగ్ ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.పి.రాజు.బుధవారం కళాశాల ప్రాంగణంలో ఇందూర్ ఐపీఎల్ టోర్నమెంట్ వాల్ పోస్టర్ రిలీజ్ చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజు మాట్లాడుతూ వచ్చేనెల ఫిబ్రవరి 1,2 తేదీల్లో ఇంటర్మీడియట్ విద్యార్థులతో తమ కళాశాలలో ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామన్నారు.ఈ టోర్నీలో తమ కళాశాల ఇంటర్ విద్యార్థులతో పాటు ఏదేని ఇంటర్మీడియట్ కళాశాల విద్యార్థులు కూడా పాల్గొనవచ్చని తెలిపారు.ఎటువంటి రిజిస్ట్రేషన్ ఫీజు లేదని ఈనెల 29వ తేదీ లోపు సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామ శివారులోని తమ కళాశాలలో సంప్రదించి తమ పేరు నమోదు చేసుకోవాలని కోరారు.ఈ టోర్నీలో విజేతగా నిలిచిన జుట్టుకు ఐదు వేల రూపాయల రివార్డు,రన్నర్ కి ఇరవై ఐదు వందల రూపాయల రివార్డు,మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కు వెయ్యి రూపాయల రివార్డ్ అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి.ఆర్.ఓ.బొడ్డు రఘు,ఫిజికల్ డైరెక్టర్ సంతోష్,ఎండి సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
24 జనవరి 2025

## గ్రామసభను బహిష్కరించిన గ్రామస్తులు



మద్దూరు/మేజర్ న్యూస్: మద్దూర్ మండలంలోని సలకాపూర్ గ్రామంలో గ్రామస్తులు ప్రజా పాలన గ్రామసభను బహిష్కరించారు. ప్రభుత్వ పథకాల జారిపై అధికారులకు స్పష్టత లేదని పథకాలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని గ్రామస్తులు అధికారులను నిలదీశారు. ప్రభుత్వ పథకాల జారిపై తమకు పూర్తిస్థాయిలో సమాచారం లేదని జిల్లా అధికారులకు మాత్రమే తెలుసు అని అధికారులు అనడంతో తాము గ్రామసభను బహిష్కరిస్తున్నట్లు గ్రామస్తులు ప్రకటించారు. దీంతో ఇంతటితో గ్రామర్ సభను ముగిస్తున్నట్లు ప్రకటించి అధికారులు సభ నుండి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ వంగ భాస్కర్ రెడ్డి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి షఫీ లు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని ప్రజలకు అందేలా అధికారులు ప్రభుత్వానికి అర్హులైన లబ్ధిదారుల నివేదిక అందించాలన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రతి లబ్ధిదారునికి అందాలని లేనియెడల ప్రజల తిరుగుబాటు తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు బియ్య రమేష్, గడిపే అనిల్, బి ఆర్ ఎస్ వి మండల అధ్యక్షులు గూడ రవీందర్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించాలి : గాయత్రీ దేవి, జిల్లా వైద్యాధికారి

**- ముగిసిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమం.**

**- పతి మండలం నుండి ఇద్దరు ఉపాధ్యాయులకు, ఇద్దరు ఆరోగ్య సిబ్బందికి శిక్షణ.**





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....విద్యార్థులకు తలెత్తే ఆరోగ్య సమస్యలు చేపట్టాల్సిన జాగ్రత్తలపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసినట్లు జిల్లా వైద్యాధికారి గాయత్రీ దేవి తెలిపారు. జిల్లాలోని ప్రతి మండలం నుండి ఇద్దరు ఉపాధ్యాయులు ఇద్దరు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు వైద్యాధికారి తెలిపారు. శిక్షణ పొందిన వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు ఆయా మండలాలలో ప్రతి పాఠశాల నుండి ఇద్దరు మధ్య ఆరోగ్య శాఖ సిబ్బందికి ఇద్దరు ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు శిక్షణ పొందిన వారు ఆయా పాఠశాలలో విద్యార్థులకు తలెత్తే ఆరోగ్య సమస్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాల్సి ఉంటుందన్నారు. ఈ శిక్షణలో పిల్లల ఆరోగ్య సమస్యలకు సంబంధించి 16 మాడ్యూల్స్ పై నిర్వహించినట్లు తెలిపారు. విద్యాశాఖ తరపున నలుగురు మాస్టర్ ట్రైనర్ తో కలిసి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రజలకు అందరికీ అందాలనే ప్రజా పాలన గ్రామసభలు

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ నిరుపేద కుటుంబాలకు అన్ని విధాలుగా సంక్షేమ పథకాలు అందలనే ఈ గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు మండలంలోని జంమ్గి గ్రామంలో బుధవారం నాడు ప్రజా పాలన గ్రామసభ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టినటువంటి నాలుగు పథకాల అమలుకై నిర్వహించినటువంటి గ్రామ సభలో ప్రజల నుంచి వచ్చినటువంటి ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డులు రైతు భరోసాకు సంబంధించిన ప్రజలకు అందుతాయాని తెలిపారు నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభ నిర్వహించిన వారు పాల్గొని మాట్లాడారు ప్రజా పాలన లో భాగంగా ప్రజా పాలన పిర్యాదు లో భాగంగా ప్రజలు తెలిపిన వివరాలు అధికారులు స్వీకరించారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ స్పెషల్ అధికారి పంచాయతీరాజ్ ఏఈ దేవయ్య, నూతన వీరభద్ర స్వామి ఆలయ కమిటీ



చైర్మన్ సతీష్ కులకర్ణి, వైస్ చైర్మన్ గువ్వ భీమన్న, మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్, పంచాయతీ కార్యదర్శి, మరియు వివిధ శాఖల అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చిత్తశుద్ధితో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం

**- గత ప్రభుత్వ హాయంలో ఒక్క రేషన్ కార్డు అయిన ఇచ్చారా**

**- ప్రజలకు మేలు చేస్తుంటే ప్రభుత్వంపై విమర్శలు చేయడం ప్రతిపక్షాలు మానుకోవాలి : టి జి ఐ ఐ సి చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి**

కొండాపూర్ మెజర్ న్యూస్ : ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన సంక్షేమ పథకాల అమలులో భాగంగా ప్రతి గ్రామంలో ప్రజల సమక్షంలో గ్రామ సభలు నిర్వహించి అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడంలో భాగంగా హరిదాస్ పూర్ గ్రామ సభకు ముఖ్య అతిథిగా హాజరైన టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా. రేషన్ కార్డులు. రైతు భరోసా సంక్షేమ పథకాలను ఈ నెల 26 నుండి అమలు చేస్తామని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఒక్క రేషన్ కార్డు అయిన ఇచ్చారా రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసి తెలంగాణ వాదాన్ని వాడుకొని పబ్బం గడిపిన బి ఆర్ఎస్ పార్టీ అనవసరంగా ప్రభుత్వం పై విమర్శలు చేస్తుందన్నారు. ప్రతిపక్షాలకు చిత్తశుద్ధి ఉంటే ప్రజలకు ఉపయోగపడే సలహాలు ప్రభుత్వానికి ఇవ్వాలని సూచించారు. పేద ప్రజలకు ప్రభుత్వం సంక్షేమ పథకా లు అందిస్తుంటే చూసి ఓర్వలేక ప్రభుత్వంపై బురదజల్లే పనులు మానుకోవాలని లేదంటే ప్రజా ఆగ్రహానికి గురై



భవిష్యత్తులో ప్రతిపక్ష హొదా బి ఆర్ ఎస్ పార్టీకి దక్కదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ ఎం పీ ఓ శ్రీనివాస్ ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్. సి డి సి చైర్మన్ రామ్ రెడ్డి. మాజీ సర్పంచ్ నర్సింలు. మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి.పంచాయతీ కార్యదర్శులు రాణి హంస లేక. శాంతి ప్రియ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

**- నేతాజీ ఆశయాలను కొనసాగిద్దాం గవ్వ వంశీధర్ రెడ్డి**

కోహెడ మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గవ్వ



కమలమ్మ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు గవ్వ వంశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నాయకులు మాట్లాడుతూ దేశ స్వాతంత్రంలో క్రియాశీలక పాత్ర పోషించిన సుభాష్ చంద్రబోస్ సేవలు మరవలేనివని,నిష్కళంక దేశభక్తుడు,ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు సుభాష్ చంద్రబోస్ మనందరికీ స్ఫూర్తిదాయకం అని అన్నారు.సుభాష్ చంద్రబోస్ ఆలోచన విధానాన్ని వారి ఆశయాలను నేటి యువత కొనసాగించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సుభాష్ చంద్రబోస్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని పాఠ్యపుస్తకాల్లో సుభాష్ చంద్రబోస్ చరిత్రను విస్తృత పరచాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం సాయి కృష్ణ హాస్పిటల్ లో రోగులకు పండ్లు,బ్రేడ్ పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెరుగు నరేందర్ రెడ్డి,పలు పార్టీల సంఘాల నాయకులు వలస సుభాష్ చంద్రబోస్,మంద మల్లేశం,గుగ్గిళ్ళ శ్రీనివాస్,గోవింద్ సురేష్,గొట్టం తిరుపతిరెడ్డి,కోనే శేఖర్,మంద సురేష్,పోలవేనీ కుమారస్వామి యాదవ్,వేల్పుల లక్ష్మీనారాయణ,వేల్పుల శంకర్,దూలం శ్రీనివాస్,మహమ్మద్ జాకీర్,తిప్పరవేని భాస్కర్, వట్టిపెల్లి రవీందర్ రెడ్డి,మంద శ్రీనాథ్ మహర్షి గవ్వ వంశీధర్ రెడ్డి,యువసేన అధ్యక్షులు ఎండి ఒవైజ్,ఎన్ ఎస్ యుఐ హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు సనత్ రెడ్డి,బుర్ర రమేష్,బండ జగన్,పూసాల రాజశేఖర్, మర్రి అనిల్, కొనవేణి బాలకిషన్,పిల్లి నవీన్ గౌడ్,బాలరాజు వేముల శ్రీనివాస్,మాదరి రాజ్ కుమార్ తాడేం బాలయ్య,నారాయణ రెడ్డి,పంగ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: 317 జి .ఓ బదిలీల వల్ల నష్టపోయి ఇతర జిల్లాలకు కేటాయించబడి , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో తిరిగి సిద్దిపేట జిల్లాకు కేటాయించబడ్డ 73 మంది ఉపాధ్యాయుల పక్షాన 317 జీవో బాధితుల తరపున నిర్విరామంగా కృషిచేసిన పి ఆర్ టి యు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డికి గురువారం రోజున కృతజ్ఞతలు తెలుపుతూ పిఆర్టియు తెలంగాణ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు పన్యాల జనార్దన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మయ్య ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ లో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ 317 జీవో వల్ల చాలామంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు స్థానికతను కోల్పోయి, తల్లిదండ్రులను వారి పిల్లలను విడిచిపెట్టి చాలా దూరంలో ఉద్యోగాలు చేయవలసి రావడం వల్ల అనేక రకాలుగా నష్టపోయారని అన్నారు. కొంతమంది అనారోగ్యానికి గురై మరణించడం కూడా జరిగిందని అవేదన వ్యక్తం చేశారు. సమస్యలన్నీ అర్థం చేసుకున్న ప్రభుత్వం 317 మంత్రులతో కేబినెట్ సబ్ కమిటీని నియమించి స్పౌస్ బాధితులకు తగిన న్యాయం చేస్తూ సొంత జిల్లాలకు పంపించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 834 మంది ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు పంపించడం జరిగిందన్నారు. ఇతర జిల్లాల నుంచి సిద్దిపేటకు 73 మంది ఉపాధ్యాయులు కేటాయించబడినారని తెలుపుతూ, ప్రభుత్వం ఉపాధ్యాయుల అన్ని రకాల సమస్యలను పరిష్కరిస్తుంది అనే నమ్మకం ప్రతి ఉపాధ్యాయునికి ఉన్నదని



తెలిపారు. స్పోజ్ బాధితుల సమస్యల పరిష్కారంలో, సొంత జిల్లాలకు పంపడానికి జీవో ఇప్పించడంలో గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి కృషి ఎంతగానో ఉందని తెలుపుతూ పిఆర్టియు తెలంగాణ సిద్దిపేట జిల్లా కమిటీ ఆయనకు కృతజ్ఞతలు తెలిపింది .పిఆర్టియు తెలంగాణ పక్షాన వ్యవస్థాపకులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు గార్లపాటి ఉమాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పర్వతి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. మిగిలి ఉన్న అన్ని సమస్యలను పిఆర్టియు తెలంగాణ ఆధ్వర్యంలో పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డి.గోవర్ధన్ రెడ్డి,%ంజూశీబంవ% ఫోరమ్ నాయకులు ఏ. మల్లికార్జున్ జిల్లా కార్యదర్శి తిరుపతి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు భోగ నరేష్, పిఆర్టియు తెలంగాణ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమం లో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ మంగతాయారు

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీలోని 10,11,12,13,14%ం%19 వార్డులలో ఆయా వార్డు కౌన్సిలర్ల అధ్యక్షతన ప్రజా పాలన వార్డు సభలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఈ వార్డు సభలలో ప్రజా పాలన కార్యక్రమంలో, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో, మీ సేవ ద్వారా ఫుడ్ సెక్యూరిటీ కార్డు కొరకు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా కొరకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల అర్హతను పరిశీలనా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తయారు చేసిన నివేదికలు వార్డు సభలో ప్రవేశపెట్టి వాటి వివరాలు వార్డు సభకు వివరించి వార్డు సభ ఆమోదం పొందడం జరిగింది.10 వ వార్డు సభకు కౌన్సిలర్ కమ్మరి నరసింహారాజు, 12 వ వార్డు సభకు స్థానిక కౌన్సిలర్ ఆలూరి బాలమణి 13వ వార్డు సభకు కౌన్సిలర్ ఉస్కేబావి వేణుగోపాల్ రెడ్డి,14 వ వార్డు సభకు మున్సిపల్ వైస్ చైర్మన్ అంతి రెడ్డి గారి అనిల్ కుమార్ రెడ్డి, 19 వ వార్డు సభకు కౌన్సిలర్ బి.సంధ్యా రెడ్డి అధ్యక్షత వహించి వార్డు సభలు నిర్వహించడం జరిగింది.ఈ వార్డు సభలకు మున్సిపల్ కమిషనర్ మంగతాయారు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమం గురించి స్థానిక ప్రజలకు వివరించడం జరిగింది. వార్డు సభలలో ప్రకటించిన లబ్ధిదారులే కాకుండా అర్హులైన లబ్ధిదారులు ఎవరైనా మిగిలి ఉంటే 25 జనవరి వరకు జరగబోయే వార్డు సభలలో దరఖాస్తులు సమర్పించవచ్చు అని తెలిపారు.అంతేకాకుండా ప్రతి సోమవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగే ప్రజావాణి కార్యక్రమంలో కూడా దరఖాస్తు సమర్పించవచ్చని తెలిపారు.కౌన్సిలర్లు మాట్లాడుతూ ఫుడ్ సెక్యూరిటీ కార్డుల కొరకు గాని, ఇందిరమ్మ ఇండ్ల కొరకు గాని ధరఖాస్తులు సమర్పించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, ప్రతి సోమవారం మున్సిపల్ కార్యాలయంలో



గాని లేదా మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో గాని దరఖాస్తులు సమర్పించవచ్చని ఇందిరమ్మ ఇండ్లు, ఫుడ్ సెక్యూరిటీ కార్డులు రానివారు నిరుత్సాహ పడవలసిన అవసరం లేదని తెలిపారు.ఫుడ్ సెక్యూరిటీ కార్డులలో కుటుంబ సభ్యుల పేర్లు చేర్చిన వాళ్లకు కూడా దరఖాస్తులు సమర్పించవచ్చని తెలియజేశారు.ఆర్వో నర్సింలు మాట్లాడుతూ గురువారం రోజు వరకు ప్రజా పాలన దరఖాస్తులు 1,445 ఫుడ్ సెక్యూరిటీ కార్డు దరఖాస్తులు, 1,140 ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తులు మొత్తం 2,586 దరఖాస్తులు సమర్పించడం జరిగిందని రెవెన్యూ ఆఫీసర్ టి.నర్సింహులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున్, మున్సిపల్ వైస్ చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డి, సీనియర్ అకౌంటెంట్ కే.శ్రీకాంత్, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, బిల్ కలెక్టర్లు, మాజీ వార్డ్ మెంబర్స్ టి. భాస్కర్, శారద, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన గ్రామ సభ

కోహెడ మేజర్ న్యూస్: మండలంలోని పోరెడ్డిపల్లి గ్రామంలో ప్రజా పాలన గ్రామ సభ నిర్వహించారు పోరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజా పాలన గ్రామ సభ ఏంపిడిఓ కృష్ణయ్య ఆధ్వర్యంలో సభ నిర్వహించారు.ఈ గ్రామ సభలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో నాలుగు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టాయి 1) రైతు భరోసా 2) ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 3) రేషన్ కార్డులు 4) ఇందిరమ్మ ఇండ్లు ఈ సభ కార్యక్రమంలో పథకాల లబ్ధిదారుల గూర్చి వచ్చిన జాబితాను కార్యదర్శి చదివి వినిపించిన అంతరం,ఎంపిడిఓ మాట్లాడుతూ జాబితాలో లేని సర్కైన లబ్ధిదారులకు మళ్లీ ధరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. అలాగే ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు.ఇక్కడ ధరఖాస్తు చేసుకోలేనివారు మండల కార్యాలయంలో కూడా గ్రామ సభల అనంతరం ధరఖాస్తు చేసుకోవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డిఆర్డిఓ జయదేవ్ ఆర్య,స్పెషల్ ఆఫీసర్ ప్రవీణ్,ఎంపీడిఓ కృష్ణయ్య,ఎఎస్ఓ శ్రీనివాస్,టిఎ ఎమ్డి జహంగీర్,



ఎఇఓ మహిపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి జ్యోతి,గ్రామ అధికారులు మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు మంద ధర్మయ్య ,యూత్ కాంగ్రేస్ జిల్లా ప్రధానకార్యదర్శి %ం% ఇందిరమ్మ కమిటీ మెంబర్ మంద శ్రీనాథ్ మహర్షి, గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ కాంగ్రేస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు లబ్ధిదారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు,వెయ్యి గొంతుల నిరసనకు జర్నలిస్టుల మద్దతు : యూసుఫ్ బాబు,రాజిరెడ్డి



సిద్దిపేట:మేజర్ న్యూస్:సామాజిక డిమాండ్ ను అమలు చేయాలని ఎంఆర్ పీఎస్ ఫిబ్రవరి 7న చేపట్టిన లక్ష డప్పులు-వెయ్యి గొంతుల నిరసన కార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొని విజయవంతం చేయాలని చిన్న పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు,మైనార్టీ జర్నలిస్ట్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు,ప్రజా పోరు దినపత్రిక ఎడిటర్ యూసుఫ్ బాబు పిలుపునిచ్చారు.వర్గీకరణ అమలు కొరకు జరుగుతున్న ఈ సమరంలో లక్షల డప్పులతో జర్నలిస్టుల దండు కదలి రావాలని కోరారు. బుధవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో జరిగిన మాదిగ జర్నలిస్ట్ ఫోరం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.మాదిగలతో కలిసి డప్పు కొట్టి మరీ చెప్తున్నా వర్గీకరణ అమలుకై జరిగే ప్రజా పోరుకు జర్నలిస్టులు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు.మంద కృష్ణ మాదిగ చేసిన ప్రతి పోరాటంలో కులమతాలకు అతీతంగా లబ్ధిదారులు ఉన్నట్లు తెలిపారు.బీసీలలో ఉన్న వర్గీకరణ ఎస్సీలలో అమలు జరిగితే ఆ వర్గంలోని అన్ని కులాలకు న్యాయం జరుగుతుందన్నారు. చిన్న పత్రికల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు,అవని దినపత్రిక ఎడిటర్ కూతురు రాజిరెడ్డి మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితికి జర్నలిస్టుల మద్దతు ఉంటుందన్నారు.ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే నిరసనలో జర్నలిస్టులు సైతం ప్రధాన భూమిక పోషిస్తారని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు, చాకిరేవు దినపత్రిక ఎడిటర్ వెంకటయ్య,చిన్న పత్రికల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్, జలధి దినపత్రిక ఎడిటర్ సత్యనారాయణ,చిన్న పత్రికల సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి కలకొండ రామకృష్ణ,ఏంజెఏఫ్ జాతీయ అధ్యక్షులు మాతంగి దాస్,ప్రముఖ సోషల్ మీడియా అనాలసిస్ ప్రతినిధి ప్రశాంత్ పటేల్,ఎమ్ఎస్పి జిల్లా అధ్యక్షులు పేరిక పరిశ రాములు,జర్నలిస్టులు బొగొని శ్రీకాంత్,ఎర్ర నర్సయ్య,దబ్బేట చందు,మంద జనార్ధన్,ఎమ్ ఆర్పి ఎస్ జిల్లా అధికార ప్రతినిధి చుంచు రమేష్ తదితరులు పాల్గొని తమ పూర్తి మద్దతుంటుందని తెలిపారు.

## నూతన వీరభద్దేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కు ఘనంగా సన్మానించిన జంమ్గి గ్రామ ప్రజలు

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ ఇటీవల నూతనంగా నియమితులైన రాయికోడ్ మండల వీరభద్రేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణకి మరియు సభ్యులు భీమన్న కు మరియు మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్ రాయికోడ్ డీలర్ బక్కన్నకు బుధవారం నాడు మండలంలోని జంమ్గి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన మరియు గ్రామసభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సందర్భంగా వారికి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో తిరుమల శ్రీకాంత్, టి శ్రీశైలం, ఒగ్గు శ్రీనివాస్, కె పాండు, కాపు విట్టల్ రెడ్డి, మల్ గౌండ్ల, మాణిక్ గౌండ్ల, అనిల్ రెడ్డి, టి లాలప్ప, శాంతయ్య స్వామి, బీర్ గౌండ్ల, తున్నూర్ శ్యామ్ గౌండ్ల, మల్లప్ప



మరియు తదితరులు పాల్గొని సన్మానించారు

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిటి వరం



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం అంశాన్ని పల్లి గ్రామానికి చెందిన వారికి నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సహాయంతో చెక్కులు అందజేత అంసానిపల్లి పల్లి గ్రామానికి చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు గొల్పల అనిత 24,000 గంగాపురం వెంకటేశం గౌడ్ 10,000 పంపిణీ చేసి బిఆర్ఎస్ నాయకులు డి సి ఎం ఎస్ మాజీ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి చేతుల మీదుగా చెక్కును అందుకున్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దొర యాదగౌడ్ మాజీ ఎంపీటీసీలు సంఘముల నారాయణ తంబల సంగమేశ్వర్ సొసైటీ వైస్ చైర్మన్ గంగాపురం నర్సాగౌడ్ గడ్డమీద సతీష్ దొర ప్రవీణ్ గౌడ్ కమ్మరి శ్రీనివాస్ గంగపురం వెంకటేశం కుమ్మరి సురేష్ బోయిన మధు బొమ్మ బాల గౌడ్ మన్నే నాగరాజ్ కన్నబోయిన రమేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భవిత కళాశాల లో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : పట్టణంలోని భవిత జూనియర్ కళాశాల లో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. స్థానిక భవిత జూనియర్ కళాశాలలో ఈరోజు భారత స్వతంత్ర సమరయోధుడు అజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ బాలరాజు నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ బాలరాజు మాట్లాడుతూ బ్రిటిష్ పాలనలో మగ్గిపోతున్న ప్రజలకు అండగా నిలిచి బ్రిటిష్ వారిని గడగడలాడించిన భరతమాత ముద్దుబిడ్డ నేతాజీ అంటూ కొనియాడారు నిరంకుశ బ్రిటిష్ పాలకులను ఎదిరించేందుకు తనదైన పద్ధతిలో పోరాడిన దేశభక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని ప్రిన్సిపాల్ బాలరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ మధుకర్ రెడ్డి, రాజు, అధ్యాపకులు మల్లేశం, నీలోపత్ రెడ్డి,సుజాత, సంతోషి, మంజుల రెడ్డి,లలిత, పావని తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా సర్వే, ల్యాండ్ రికార్డ్ ఫోరం ఎలక్షన్స్



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా సర్వే & ల్యాండ్ రికార్డ్ ఫోరం ఎలక్షన్స్ టిఎన్జిఓఎస్ భవన్ సంగారెడ్డిలో గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంగారెడ్డి జిల్లా జే.ఏ.సీ చైర్మన్, టి.ఎన్జీ.వో జిల్లా అధ్యక్షులు ఎం.డీ. జావీద్ అలీ, కార్యదర్శి వి. రవి పాల్గొన్నారు. సర్వే, ల్యాండ్ రికార్డ్స్ ఫోరం ఎలక్షన్ అబ్జర్వర్ గా టిఎన్జిఓఎస్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్, ఎలక్షన్ ఆఫీసర్గా ఎం.డీ.అజీమ్ సమక్షంలో ఎలక్షన్స్ ఏకగ్రీవంగా నిర్వహించడం జరిగింది. జిల్లా అధ్యక్షులుగా ఎం.రాజు, కార్యదర్శిగా జి.రాము, కోశాధికారిగా వి.వెంకటేశం, 16 మందితో కూడిన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వి.విజయకుమార్, పంచాయితీ కార్యదర్శులకు ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. బలరాం, సర్వేయర్ల మాజీ అధ్యక్షులు ఎన్. ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు మంజూరు లో ఇండ్లు లేని నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత

## : దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్య , కుటుంబ సంక్షేమ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి

✦ నేరెడీగుంట గ్రామ సభకు కలెక్టర్, అదనపు కలెక్టర్ లతో కలిసి హాజరైన మంత్రి.

✦ 1994 లో కొనుగోలు చేసిన 5 ఎకరాల్లో పది రోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల కాలనీ ఏర్పాటుకు శంకుస్థాపన.





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....1994 లో కొనుగోలు చేసిన 5 ఎకరాల భూమిని సర్వే జరిపి కాలనీ ఏర్పాటు చేయాలని ఆర్డీవోకు ఆదేశించిన మంత్రి. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు ఇస్తాం. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ఇల్లు లేని నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం అందోల్ మండలం నేరడిగుంటలో జరిగిన గ్రామసభ కు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు , అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ లతో కలిసి మంత్రి హాజరయ్యారు. సందర్భంగా గ్రామస్తులతో మంత్రి మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గతంలో తాను గ్రామంలోని నిరుపేద ప్రజల అవసరాల కోసం, గ్రామ అభివృద్ధి పనుల నిర్మాణాల కోసం 1994 లో 5 ఎకరాల భూమి కొనుగోలు చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ భూమిని ఏం చేయాలని మంత్రి గ్రామ ప్రజలను అడిగారు. స్థలాలు లేని నిరుపేద ప్రజలకు ఇళ్లస్థలాలకు పంపిణీ, ఆసుపత్రిని ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలియజేయడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. భూమిని సర్వే జరిపించి లేఅవుట్ ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని , గ్రామంలోని నిరుపేద లబ్ధిదారులను ఇండ్ల స్థలాలు పంపిణీ కోసం ఎంపిక చేయాలని మంత్రి ఆందోల్ ఆర్డీవో పాండును ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన రోజే నేరేడిగుంట గ్రామానికి పీహెచ్సికి భూమిపూజ చేస్తామన్నారు. నేరేడు గుంట నుంచి బ్రాహ్మణ పల్లికి కొత్త రోడ్డు, నేరేడుగుంట -ఎర్రారం రోడ్డు వెయిస్తామని తెలియజేసారు.పార్టీలకతీతంగా నిరుపేద ప్రజలకు ఇల్లు లేని వారికి మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. పంటలు సాగు చేస్తున్న వ్యవసాయ భూములన్నీటికి రైతు భరోసా కింద ప్రతి పంటకు 6000 చొప్పున ప్రభుత్వం అందజేయున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. రేషన్ కార్డు లేని వారికి నూతన రేషన్ కార్డుల మంజూరు తో పాటు పాత రేషన్ కార్డులలో పేరు లేని వారికి పేర్ల నమోదుకు ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు మంత్రి తెలిపారు. రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు.గత పది సంవత్సరాల పాలనలో గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు.ఆయా పథకాల అమలు కోసం వచ్చిన దరఖాస్తులను అధికారులు క్షేత్రస్థాయిలో కి వెళ్లి పరిశీలించారని అనంతరం గ్రామసభలను ఏర్పాటు చేసి గ్రామసభలలో లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియ చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తున్నదని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరి కి సంక్షేమ పథకాలు ఇలా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామసభలలో దరఖాస్తు చేసుకొని లబ్ధిదారులు ఎంపీడీవో కార్యాలయం లో ఏర్పాటుచేసిన ప్రజా పాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి , పిడి హౌసింగ్ చలపతిరావు, అందుల ఆర్డిఓ పాండు, తాసిల్దార్ విష్ణు సాగర్, వివిధ సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు , తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు : మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



రేగోడు మేజర్ న్యూస్: క్షేత్ర స్థాయిలో పరిశీలించి అర్హులందరికీ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందిస్తుందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం రేగోడు మండలం సింధోల్ లో ప్రజా పాలన గ్రామసభలో పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ లబ్ధిదారుల జాబితాను గ్రామ సభల్లో చదివి వినిపించిన తర్వాత ప్రజల అభ్యంతరాలు పరిగణలోకి తీసుకొని తుది జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలించి లబ్ధిదారుల ఎంపిక చేయడం జరుగుతుందని,2023-24 సంవత్సరంలో రైతు కూలీలు కనీసం 20 రోజులు పని చేసిన వారి ని గుర్తించి గ్రామ సభల్లో లబ్ధిదారుల ఎంపిక జాబితాను పెట్టడం జరుగుతుందని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద కనీసం 20 రోజులు పని చేసి కూడా పేర్లు రాని అర్హులు దరఖాస్తు చేసుకోవాలని, రైతు భరోసా పథకం కింద సాగుకు యోగ్యం కానీ భూములను జాబితా నుండి తొలగించడం జరిగిందని సాగుకు పనికివచ్చే భూములను గుర్తించడం జరిగిందని, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ప్రజా పాలన గ్రామ సభల్లో పేర్లు రాని అర్హులు దరఖాస్తు చేసుకుంటే అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రతి ఒక్క అర్హులకు వర్తించేలా చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నరేష్, ఎంపీడీవో సీత రావమ్మ, మండల వ్యవసాయ అధికారి జావిద్, గిర్ద వార్ ఫెరోజ్ ,పిసిసి సభ్యులు మున్నూరు కిషన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**- పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



రేగోడు మేజర్ న్యూస్: పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం రేగోడు మండలం మర్పల్లి ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి, పాఠశాల పరిసరాలు విద్య బోధన ఎలా జరుగుతుందని పరిశీలించారు. తరగతి గదుల్లో విద్యార్థులు చదువుతున్న సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యావ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని విద్యార్థుల హాజరు శాతం పెంచాలని, విద్యార్థులు బాగా చదువుకోడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి పరాక్రమ్ దివస్

గజ్వేల్ మేజర్ న్యూస్ :నెహ్రూ యువకేంద్ర సహకారంతో సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కే జి బి వి హై స్కూల్ గజ్వేల్ లో నేతాజీ సుభాష్




చంద్రబోస్ జయంతి పరాక్రమ్ దివస్ ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సేవా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు జాతీయ యువజన అవార్డు గ్రహీత సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ల శివకుమార్ తో కలిసి నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ యొక్క ధైర్యం, సంకల్పం, దేశభక్తి యొక్క వారసత్వాన్ని గౌరవిస్తుందని ప్రతి సంవత్సరం జనవరి 23న జరుపుకుంటారని అన్నారు. ఇది భారత జాతీయ సైన్యానికి అతని నాయకత్వం, చర్యకు అతని స్ఫూర్తిదాయకమైన పిలుపుపై దృష్టి సారించి భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో అతని పాత్రను ఉన్నతిని చేస్తుందని తెలిపారు. భవిష్యత్ తరాలకు ఆయన విలువలను పాటించేలా ఈ రోజు స్ఫూర్తినిస్తుందని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వివిధ క్రీడలలో జాతీయ స్థాయి లో ఆడిన క్రీడాకారులకు ఉపన్యాస వ్యాసరచన పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు .ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ అనురాధ ఉపాధ్యాయులు సంస్థ ప్రతినిధులు నాగరాజు గౌడ్, బాలకృష్ణ, కుమార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన దరఖాస్తు ఫారాలను తీసుకున్న వార్డు ఆఫీసర్ హన్మంత రావు




దుబ్బాకఆర్సీ. సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక మున్సిపల్ పరిధి 14వ వార్డులోని ప్రభుత్వం చేపట్టిన నూతన రేషన్ కార్డు లకు ఉన్న రేషన్ కార్డులో కొత్తగా పేరు నమోదు కోసం అప్లికేషన్ దరఖాస్తులను స్వీకరించనైనది. అదేవిధంగా పథకం కింద నూతనంగా నిర్మించే గృహాలకు దరఖాస్తు ఫారాలు గురువారంనాడు వార్డు సభలో ప్రజలనుండి స్వీకరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో వాడు కౌన్సిలర్ ఆశయాదగిరి వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాడుగుల రాణి తనకి సురేష్ లింగన్నపేట జానమ్మ దుద్దెడ రాజశేఖర్ గన్నె శ్రీనివాస్ రెడ్డి ఆర్ పి మాధవి వార్డు సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా

# తెలంగాణ పోలీస్ పనిచేస్తుందని రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ తెలిపారు





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి.... డిస్ట్రిక్ట్ పోలీస్ ఆఫీస్ లో కవాతు ప్రాంగణం, సెల్యూట్ బేస్ ను ఆవిష్కరించడానికి గురువారం నాడు మెదక్ జిల్లాకు విచ్చేసిన డిజిపి డాక్టర్ జితేందర్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికిన మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , ఎస్పీ ఉదయ్ కుమార్, అనంతరం పండితులు



వేదమంత్రాలతో డీజీపీకు స్వాగతం పలికారు సెల్యూట్ బేస్ ప్రాంగణాన్ని శిలాఫలకంతో ప్రారంభించారు. తదుపరి పోలీస్ కవాతు లో పాల్గొన్న డిజిపి డాక్టర్ జితేందర్ గౌరవ వందన స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ మాట్లాడుతూమెదక్ జిల్లాకు మంచి పరే గ్రౌండ్ రావడం శుభ సూచికం అన్నారు.పోలీస్ సంక్షేమమే ప్రథమ కర్తవ్యంగా మీకోసం నేనున్నానని అన్నారు.పోలీసులు క్రమశిక్షణ తో పాటు శారీరక దృఢత్వం అలవాటు పడుతుంది చెప్పారు.పోలీసులకు సంబంధించిన ప్రతి విషయన్ని ప్రభుత్వం దగ్గర





తీసుకువెళ్తానన్నారు సరెండర్ లివులు బిల్లుల కోసం200 కోట్ల రూపాయలు ప్రభుత్వం రిలీజ్. చేయడం జరిగిందని చెప్పారు.ఆరోగ్య భద్రతకోసం కూడా 75 కోట్లు విడుదలైనట్లు డిజిపి తెలిపారు.మీకోసం నేనున్నాను డీ జి పి.. మెదక్ పోలీస్ శాఖకు భరోసా కల్పించారు.అమీన్ పూర్, రాయపోల్, చేగుంట, నార్సింగి,మండల కేంద్రాలలో కొత్త బిల్డింగు ల మంజూరుకు.ఇతర కొత్త మండల కేంద్రాలలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చర్యలు తీసుకుంటాం . అన్నారు. మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి నిబద్ధత క్రమశిక్షణ గల అధికారిగా ప్రథమ స్థానంలో నిలుస్తారన్నారు.నేను నిర్మల్ ఏసీపీగా ఉన్నప్పుడు ఆయన కడెం ఎస్సైగా పనిచేశారని చెప్పారు.అప్పటినుండి మెదక్ ఎస్పీ ఉదయ కుమార్ రెడ్డి పనితీరు తెలుసన్నారు ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే తెలంగాణ పోలీసులు క్రమశిక్షణ గల పోలీసులుగా పేరు సంపాదించుకున్నారు అని అన్నారు ప్రజల శాంతిభద్రత పరిరక్షణ విషయంలో పోలీసులు ఎల్లవేళలా కృషి చేస్తున్నారు అని వివరించారు.నక్సల్స్ సమస్యల మీద నార్కోటిక్ డ్రగ్స్ మీద ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం అని పేర్కొన్నారు.తెలంగాణ పోలీసు పటిష్టంగా ఉంది టెక్నాలజీని సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని కేసును త్వరితన ఛేదించేందుకు కృషి చేస్తున్నాం. అన్నారు. పోలీస్ శాఖ ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తుంది అని చెప్పారు.ఎక్కడ ఎలాంటి అవాంఛనీ సంఘటనలు జరిగిన వందకు డయల్ చేయాలి అన్నారు. అర్బన్ ఏరియాలో అయితే పోలీసులు పది నిమిషాలు సంఘటన స్థలానికి చేరుకుంటారు గ్రామీణ ప్రాంతాల్లో అయితే 15 నిమిషాలు సంఘటనకు చేరుకుంటారు. అన్నారు. పోలీస్ సేవలు ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారురాష్ట్రంలో వందకు డయల్ సేవలందించేందుకు 2000 వాహనాలు అందుబాటులో ఉన్నాయి. అని వివరించారు.ఏ సమస్య ఉన్న వందకు డయల్ చేయాలి...సైబర్ క్రైమ్ డిజిటల్ క్రైమ్1930 సంప్రదించాలన్నారు.ఈ నెంబర్ను ప్రజలందరూ తక్షణమే రిజిస్ట్ చేసుకోవాలి అని తెలిపారు.సైబర్ క్రైమ్ తో180 కోట్ల రూపాయలు రికవరీ చేశాం అని చెప్పారు. 300....కోట్లను వేరే అకౌంట్ లోకి వెళ్లకుండా అడ్డుకున్నము అని తెలిపారు.ఖాళీగా ఉన్న వాటిని భర్తీ చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఉందని తెలిపారు.ప్రపంచ స్థాయిలో కమాండ్ కంట్రోల్ సెంటర్ 24 వంటలు సేవలందిస్తుంది అని అన్నారు.మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ పోలీసులంటే 24 గంటలు డ్యూటీలు ఉండే వ్యక్తులు..ప్రతిపక్ష నాయకులకు పోలీసులకు బందోబస్తు కల్పించే రక్షకులు. 24 గంటలు పని చేస్తారు. అన్నారు.కష్టపడి పని చేసే పోలీసులకు పోలీస్ కానిస్టేబుల్ కొన్ని సమస్యలు ఉన్నాయన్నారు.పోలీస్ మిత్రులకు మెడికల్ బిల్లులు పెండింగ్లో ఉన్నాయి. 13 నెలలలో కొత్త బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి..యూనిఫామ్ సర్వీస్ లో ఉ ండి వారికి వారి సమస్యలు చెప్పుకోలేక భయపడుతున్నారు.

టి ఏ, డి ఎల్ కూడా రావడం లేదు అన్నారు.దీన్ని మొదటి ప్రాధాన్యతగా చూడాలి. అని చెప్పారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు సంబంధించి కొన్ని పోలీస్ స్టేషన్ భవనాలు చాలా పెండింగ్లు ఉన్నాయి. కొత్త పోలీస్ స్టేషన్ లు కూడా కావాలన్నారు. మాసాయిపేట, నార్సింగి, హవేలీ ఘన్ పూర్, మండలలకు కొత్త పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలి. అని చెప్పారు %శ్రీ%.మెదక్ పట్టణానికి ఒకే పోలీస్ స్టేషన్ ఉంది.అమీన్ పూర్ కు ఒక ఎకరం స్థలం కూడా కేటాయించడం జరిగింది ఒక పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలన్నారు.రాయపోల్ పోలీస్ స్టేషన్ అద్దేభవన్లో నడుస్తుంది అక్కడ కూడా నూతన పోలీస్ స్టేషన్ నూతన భవనం నిర్మాణం. అవసరం ఉ ంటుందన్నారు.కొన్ని ప్రాంతాల్లో సీసీటీవీలు పని చేయడం లేదనిమండల కేంద్రంలో సిసిటీవీ నిర్వాహనకు సహకరించాలని డిజిపి ని ఎంపీ కోరారు.పోలీసులకు డ్యూటీ తో పాటు శారీరక శ్రమ అవసరం అని అన్నారు.ఈ కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్, ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ రావు, ఎంపీ రఘునందన్ రావు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి, మల్టీ జోన్ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, డీఎస్పీ ప్రసన్నకుమార్, పోలీస్ శాఖ ఉన్నతాధికారులు జిల్లాలో అన్ని మండలాల ఎస్సైలు , కానిస్టేబుల్స్ సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు.

## ఒరిజినల్ డాక్యుమెంట్స్ అందజేయాలి : పోలీస్ కమీషనర్ అనురాధ

-ఆరు నెలల తరువాత వాహనాలు ఇవ్వబడవు

- అన్నోన్ ప్రాపర్టీగా పరిగణించ బడుతాయి

- ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేలం వేయబడుతాయి

- సందేహాలు ఉంటే పోలీస్ అధికారులను సంప్రదించాలి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: అన్నోన్ ప్రాపర్టీ కింద జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలలో (172) మోటార్ సైకిళ్ళు, (02) ఆటోలు, (03) నాలుగు చక్రాల వాహనాలు (మొత్తం 177) వాహనాలపై జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్లలో 106 %దీచీూ% లో కేసులు నమోదు చేయడం జరిగిందనీ సిపి అనురాధ గురువారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు.వాహనాలు మొత్తం జిల్లా పరిధిలోని పెద్ద కోడూరు గ్రామ శివారులో ఉన్న సిఏఆర్ హెడ్ క్వార్టర్ లో అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. 23 జనవరి 2025 నుండి 6 నెలల లోపు ఎవరైనా వాహనదారులు వాహనాలను గుర్తించినట్లయితే డాక్యుమెంట్స్/ పత్రాలు (వర్జినల్ తీసుకొని) సిఏఆర్ హెడ్ క్వార్టర్ కు వచ్చి అధికారులకు చూపించి వాహనాలు తీసుకొని వెళ్ళవచ్చునని ప్రకటించారు. 6 నెలల తర్వాత పై వాహనాల గురించి ఎవరు రాకపోయినాచొ అన్నోన్ ప్రాపర్టీగా పరిగణించి ప్రభుత్వ నిబంధనల మేరకు వేలం వేయడం జరుగుతుందన్నారు.పై వాహనాల విషయంలో ఏవైనా సందేహాలు ఉంటే పోలీస్ అధికారుల నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలని సూచించారు. వెంకటేశం ఏఆర్ ఎస్ఐ/9440504908,,విజయ్ కిరణ్ కానిస్టేబుల్/ 9550936373,,సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ/8712667402,,రిజర్వ్ ఇన్స్పెక్టర్ (ఎంటిఓ) దరణి కుమార్ 8712667415 అదికారులు అందుబాటులో ఉంటారని అన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను అందజేసిన

### కౌన్సిలర్ గోనెపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి...



దుబ్బాక ఆర్సీ. సూర్య మేజర్ న్యూస్: సిఎం రిలీఫ్ ఫండ్ స్కీం దేశానికే ఆదర్శం అని కౌన్సిలర్ గొనేపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి అన్నారు. దుబ్బాక మున్సిపల్ పరిధిలో చేల్లాపూర్ రెండవ వార్డ్ లో గురువారం రోజున ఉదయం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక కౌన్సిలర్ గోనేపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి వార్డుకు చెందిన బాధితుడు మద్దికుంట మహేష్ కు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను అందజేశారు ఈ కార్యక్రమంలో వార్డుకు చెందిన నాయకులు చెరుకు నవీన్ యండి సోహెల్ తదితరులు పాల్గొన్నాను.

## భౌతిక దేహానికి పూలమాలవేసి

### నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



కల్హార్ మేజర్ న్యూస్ : నా రా య ు ణ ఖే డ్ నియోజకవర్గం లోని కల్హేర్ మండల్ మిర్ ఖన్ పెట్ గ్రామానికి చెందిన ఎస్సై నారాయణ తల్లి శివరాంపల్లి పర్వము మరియు నిరుడి రాములు తండ్రి మరణించిన విషయం తెలుసుకొని గురువారం వారి స్వగ్రాహానికి వెళ్లి భౌతిక గాయానికి పూలమాలవేసి నివాళు లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, మాజీ సర్పంచ్ శ్యామ్, ఉప సర్పంచ్ రాజు, నాయకులు నారాయణ, మోహన్ సాగర్, అన్నారావు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ యుగాన్ని తలపిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి సర్కార్

**- ఏడాదిలోనే ప్రతిష్టాత్మక పథకాలతో దూసుకెళ్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం - ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు**

**: జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి**



గజ్వేల్ మేజర్ న్యూస్ :రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలతో స్వర్ణ యుగాన్ని తలపిస్తోందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో పర్యటించి అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలసి దరఖాస్తులు స్వీకరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఖజానాపై భారం పడుతున్నప్పటికీ రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ 2 లక్షల పంట రుణమాఫీ చేసి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నట్లు గుర్తు చేశారు. అంతేకాకుండా ఆరు గ్యారంటీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పేద వర్గాలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ సరఫరా, రూ 500 కే గ్యాస్ సిలిండర్ పంపిణీ తదితర సంక్షేమ పథకాలు వర్తింపజేయగా, ప్రస్తుతం అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, ఇంటి నిర్మాణం కోసం రూ 5 లక్షలు ఇస్తున్న క్రమంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ జీర్ణించుకోలేకపోతున్నట్లు ఎద్దేవా చేశారు. పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి అన్ని రకాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ముఖ్యంగా గజ్వేల్ నియోజకవర్గం గత పదేళ్లుగా ఎవరూ లేని అనాదగా మారిందని, కష్టాలు చెప్పుకునేందుకు కరువైనట్లు ఆవేదన వ్యక్తం చేశారు. మూడుసార్లు కేసిఆర్ కు ఓటేసి గెలిపిస్తే పత్తా లేకుండా పోగా, ప్రభుత్వం కల్పిస్తున్న సదు-పాయాలతో జల్సాలు చేస్తున్నట్లు విమర్శించారు. అంతేకాకుండా బిఆర్ఎస్ పదేళ్ల కాలంలో ఒరగబెట్టిందేమీ లేదని, వారి స్వంత ఆస్తులు కూడపెట్టుకోవడానికి సమయం సరిపోయిందని ఎద్దేవా చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న తీరు గమనించి బిఆర్ఎస్ అవినీతి, అక్రమాలపై నిలదీయాలని అన్నారు. ఇక్కడి యువత కోసం, నిరుద్యోగ నిర్మూలన లక్ష్యంగా రాష్ట్రానికి భారీ పెట్టుబడులు సాధిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి రుణపడి ఉందామని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, మజీద్ కమిటీ చైర్మన్ మతిన్, వార్డు ఇన్చార్జి రమేష్ గౌడ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, నాయకులు గుంటుకు శ్రీనివాస్, ఊడెం శ్రీనివాసరెడ్డి, గాడిపల్లి శ్రీనివాస్, బలరాం, అజహార్, సురేష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# శిఖండి రాజకీయాలు మానుకో

**- ప్రజాస్వామ్యంలో వ్యక్తిగత దాడులకు తావులేదు..**
**- రెండుసార్లు ప్రజలు చీకొట్టిన బుద్ధి రాలేదా కాటా..**
**- దమ్ముంటే నేరుగా ఎదుర్కో..**
**- గోడల మీద కాదు.. గుండెల్లో ఉండాలి..**
**- పటాన్ చెరు ప్రజల అభివృద్ధి నా ప్రధాన ఎజెండా..**
**- కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ట, బలోపేతం చేసేందుకే మా ప్రణాళికలు..**
**- తీరు మార్చుకోకుంటే తీవ్ర పరిణామాలు..**
**-పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేస్తాం..**
**- ఘటనలో పాల్గొన్న ప్రతి ఒక్కరిపై కేసులు నమోదు కావాల్సిందే..**

పటాన్ చెరు మేజర్ న్యూస్....ప్రజలు రెండుసార్లు చీకొట్టిన.. బుద్ధి మారకుండా తిరిగి నియోజకవర్గంలో శిఖండి రాజకీయాలు చేస్తూ వ్యక్తిగత దాడులకు పాల్పడడం మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ కు సూచించారు. గురువారం పటాన్ చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయం పై కాటా శ్రీనివాస్ గౌడ్ వర్గానికి సంబంధించిన వ్యక్తులు దాడి ఘటనను నిరసిస్తూ ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడారు. ఎమ్మెల్యే నివాసం ఉండే క్యాంపు కార్యాలయం పై కార్యకర్తలను రెచ్చగొట్టి దాడులకు దిగడం ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదం లాంటిదన్నారు. పటాన్చెరు నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో మూడుసార్లు గెలిచి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా ప్రజల హృదయాలను గెలుచుకోవడం జరిగిందని తెలిపారు. కాటా శ్రీనివాస్ గౌడ్ కి అమీన్ చెరు సర్పంచ్ గా ప్రజలు అవకాశం అందిస్తే నిధులు పక్క దారి పట్టించి జైలు పాలు కావడంతోపాటు.. రెండుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి దారుణ ఓటమికి గురైన వ్యక్తులు నేడు తనపై వ్యాఖ్యలు చేయడం సిగ్గుగా ఉందన్నారు.తన 30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటి నీచ రాజకీయాలను చూడలేదన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రోటోకాల్ ప్రకారం మాత్రమే ఆహ్వానాలు అందజేశారు తప్ప.. పార్టీలకు అనుగుణంగా నిర్వహించడం జరుగుతుందా అని ప్రశ్నించారు. తమ కార్యకర్తలు ప్రతిఘటిస్తే పరిస్థితులు ఎలా ఉండేవని ప్రశ్నించారు. తన కార్యకర్తలు తమ మీద ఒత్తిడి చేసిన నేను వాళ్ళను కంట్రోల్ చేసుకుంటూ అక్కడికి ఎవరిని రాకుండా ఎలాంటి హింస వాతావరణం చోటు చేసుకోకుండా నియంత్రించానని వెల్లడించారు. ఇలాంటి దాడుల సంస్కృతి పటాన్ చెరు ప్రాంతంలో ఇప్పటివరకు లేదని తమ ఓపికను పరీక్షిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృత్తం చేస్తే చూస్తూ ఊరుకోబోమని అందుకు తగ్గ మూల్యం



చెల్లిస్తామని తీవ్రంగా రియాక్టయ్యారు. క్యాంపు ఆఫీసు పై దాడి చేసిన దుండగులపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని వారి పై కేసు లు నమోదు చేసి జైలుకు పంపాలని పోలీసులను డిమాండ్ చేశారు. ఈ ఘటన పై ఇప్పటికే ఐ జి సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి సైతం ఫిర్యాదు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# మెదక్ జిల్లా ఫోటోగ్రాఫర్స్ నూతన అధ్యక్ష ప్రమాణ స్వీకారం

కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా ఫోటోగ్రాఫర్ వీడియో గ్రాఫర్స్ నూతన మెదక్ జిల్లా అధ్యక్షుడిగా కంచి ఆనంద్ ఇదివరకు మెదక్ జిల్లా అధ్యక్షుడిగా బిట్ల నర్సింహులు ఉండగా ఇటీవల మెదక్ జిల్లా అన్ని మండలాల ఫోటోగ్రాఫర్స్ మరియు వీడియో గ్రాఫర్స్ వారితో నిర్వహించిన ఎలక్షన్ లో 15 ఓట్స్ ఆధిక్యతతో గెలుపొందిన కంచి ఆనంద్ గురువారం మెదక్ లోని సాయి బాలాజీ గార్డెన్లో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మెదక్ స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ తోపాటు ఫోటోగ్రాఫర్స్ వీడియో గ్రాఫర్స్ రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ మెదక్ మున్సిపాలిటీ చైర్మన్ చంద్రపాల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ప్రమాణ స్వీకారానికి మెదక్ జిల్లా లోని అన్ని మండలాల ఫోటోగ్రాఫర్స్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు మెదక్ జిల్లా అధ్యక్షుడు కంచి ఆనంద్ బండ చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శిగా కూచన శ్రీధర్ కోశాధికారిగా బాధ్యతలు స్వీకరించి మెదక్ జిల్లా కమిటీతోపాటు ప్రమాణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయకులు బూసెట్టి శ్రీధర్ రాష్ట్ర కుటుంబ భరోసా



సహాయకులు బి నాగరాజు మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు లు బిక్ష నరసింహులు కొల్చారం మండల అధ్యక్షులు వెంకటేశం విట్టల్ శేఖర్ శ్రవణ్ కుమార్ వనమాల అనిల్ వనమాల శ్రీధర్ కొంపల్లి దుర్గ ప్రసాద్ ఆంజనేయులు కృష్ణ మరియు ఆయా మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# చేర్యాలలో నేతాజీ జయంతి వేడుకలు



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల నేతాజీ సుభాష్ చంద్రబోస్ చరిత్రను భారతీయులందరూ కూడా ముఖ్యంగా యువత తెలుసుకొని ముందుకు సాగాలని.. ఈ దేశానికి నెహ్రూ ఇందిరా గాంధీ నాయకులు కాదు.. నేతాజీ సుభాష్ చంద్ర బోస్ మాత్రమే అని ఆ మహనీయుడి జయంతి సందర్భంగా గుర్తు చేసుకుంటూ ఈ రోజు చేర్యాల మండల కేంద్రంలో మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు మరియు పట్టణ అధ్యక్షులు మన్నె సత్యవర్ధన్ గారి ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పోతుగంటి రామదాసు జిల్లా కౌన్సిల్ మెంబర్ నర్ర మహేందర్ రెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఉమారెడ్డి సీనియర్ నాయకులు కాశెట్టి పాండు, ముచ్చేంతుల సిద్ధారెడ్డి, సంజీవరెడ్డి,నిమ్మ లక్ష్మారెడ్డి, మడికొండ శ్రీనివాస్, బయ్యారపు యాదగిరి, సిద్ధులు, లక్ష్మీపతి, జాలిగామ రమేష్ ,సత్యనారాయణ, మల్లేశం, భాను ప్రకాష్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాడు గృహాలు నేడు చర్చీలు



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఎన్ని చర్చిలు ఉన్నాయి.కొత్త చర్చి నిర్మాణాలు అనుమతులు ఇచ్చారా అక్రమంగా నడుస్తున్న చర్చిల వలన గ్రామంలో అక్రమంగా మతమార్పిడిలు జరుగుతున్నవని, మరియు హిందువుల గృహాల వద్ద చర్చిలో ఉండడం హిందువుల మనోభావాలు దెబ్బతింటున్నాయని,కొత్తగా ఏర్పాటు చేస్తున్న అక్రమ చర్చిలపై వెంటనే చర్యలు తీసుకోవాలని గురువారం కుకునూరుపల్లి గ్రామపంచాయతీ సెక్రెటరీ స్వప్న రెడ్డికి, మండల విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు నందకిషోర్ శర్మ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.గ్రామంలో గృహ నిర్మాణం చేస్తూ చర్చిలు నడుపుతున్నారని గతంలో కూడా దరఖాస్తులు ఇవ్వడం జరిగిందని ఇప్పటివరకు అధికారులు స్పందించడం లేదని ఇకనైనా అధికారులు స్పందించి అక్రమంగా నడుస్తున్న చర్చిల పై చర్యలు,నూతన చర్చలకు పర్మిషన్లు ఇవ్వకూడదని సెక్రెటరీని కోరారు. ఈకార్యక్రమంలో ఉప్పల రాజు,ఎల్లు రాంరెడ్డి,కొమురవెల్లి సంతోష్,శ్రీశైలం,నర్సింలు పవన్,సాయి పాల్గొనడం జరిగింది.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన

**ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**



దుబ్బాక ఆర్సీ. సూర్య మేజర్ న్యూస్: ఈరోజు దుబ్బాక మున్సిపల్ పలు వార్డులలో చనిపోయిన శ్రీ బింగి బాలరాజ్ కన్న గౌరయ్య మల్లు గారి నర్సారెడ్డి కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య. ఆయనతోపాటు బి ఆర్ ఎస్ నాయకులు రాజమౌళి పంతులు శ్రీరాం రవీందర్ గన్నె భూమి రెడ్డి రేపాక రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చివరి లబ్ధిదారుడి వరకు సంక్షేమ పథకాలు : ఎంపీడీవో శ్రీనివాస్

కొండాపూర్ మేజర్ న్యూస్ :- సంక్షేమ పథకాల అమలు. లబ్ధిదారుల ఎంపిక గ్రామసభలలో భాగంగా మండల పరిధిలోని చర్ల గోపులారం గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు హాజరై న ఎంపీడీవో శ్రీనివాస్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు. రేషన్ కార్డులు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా. రైతు భరోసా నాలుగు రకాల సంక్షేమ పథకాలను చివరి లబ్ధిదారుల వరకు చేరేందుకే గ్రామ సభలు నిర్వహించి గ్రామస్తుల సమక్షంలోనే ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు ఎవరైనా దరఖాస్తులు చేసుకోకపోతే గ్రామసభలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సంక్షేమ పథకాల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అర్హులైన వారందరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి లయోలా. గ్రామ కార్యదర్శి ప్రమీల. మల్లేపల్లి గ్రామ కార్యదర్శి కటకం శ్రీనివాస్. అంగన్వాడీ టీచర్ అనసూయ. డాక్టర్ సుకీర్తన.ఏ



ఎన్ ఎం సుమతి. ఫీల్డ్ అసిస్టెంట్ దావీదు. ఆశా వర్కర్ స్వరూప. గ్రామస్తులు సతీష్. ప్రేమానందం. శ్రీనివాస్. జానయ్య. వినీత్ రెడ్డి.నవీన్. వంశీ. లక్ష్మణ్. విజయరావ్. రవీందర్. పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# పర్మినెంట్ సెక్రెటరీ కావాలని ఎంపీడీవోకు విజ్ఞప్తి

కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: కుకునూరు పల్లి మండల పరిధిలోని చిన్న కిష్టాపూర్ గ్రామంలో వివిధ పార్టీల ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి పర్మినెంట్ పోస్టు లేక గ్రామ ప్రజలకు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నామన్నారు.గతమూడు సంవత్సరాల కాలంలో నలుగురు సెక్రెటరీ లు మారడం వలన గ్రామం పట్ల అవగాహన లేకపోవడం వల్ల గ్రామానికి సంబంధించిన పలు సమస్యలు ఎదుర్కొంటున్నామన్నారు. గ్రామానికి తాత్కాలిక ఇంచార్జ్ సెక్రెటరీ నియమించిన వారికి రెండు గ్రామాల విధులు నిర్వహించడం ఇబ్బంది కరంగా మారింది. మాగ్రామానికి పర్మినెంట్ పంచాయతీ సెక్రెటరీని నియమించాలని జగదేవపూర్ మండలం ఎంపీవో ఖాజా మొయినుద్దీన్ కు చిన్న కిష్టాపూర్ నాయకులు విన్నవించుకున్నారు.ఎంపీడీవో సానుకూలంగా స్పందిస్తూ,జిల్లా డిపిఓ,తో మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు అనుముల సంపత్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు



సంతోష్, సదానంద గౌడ్,సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేసేందుకు ప్రజా పాలన కార్యక్రమం మున్సిపల్ కమిషనర్




రామచంద్రపురం మేజర్ న్యూస్ : తెల్లాపూర్ పురపాలక సంఘ పరిధిలో గల 8వ వార్డు మరియు విలీన గ్రామపంచాయతీ ఖర్ధనూర్ వార్డు సభలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రభుత్వం ఈనెల 26 నుండి ప్రారంభించనున్న రైతు భరోసా ఇందిరమ్మ, ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ప్రజలకు చేకూరేలా ప్రజాపాలన కార్యక్రమం ఏర్పాటు చేశారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ప్రజాపాలన వార్డు సభలలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వం ఇచ్చే ప్రతి పథకం వారికి చేరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రత్యేక అధికారి శ్రీమతి అంబిక Dtcpo,కౌన్సిలర్ భరత్, కర్ధనూరు మాజీ సర్పంచ్ ఎర్ర భాగ్యలక్ష్మి పలువురు ప్రజా ప్రతినిధులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలు చిరస్మరణీయం.. విహెచ్ పి రాష్ట్ర సహా సంపర్క్ ప్రముఖ రామ్ రెడ్డి

పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : స్వాతంత్ర సంగ్రామంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ చేసిన సేవలు చిరస్మరణీయమని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సహ సంపర్క ప్రముఖ రామ్ రెడ్డి అన్నారు.. గురువారం నేతాజీ జయంతి పురస్కరించుకొని పెద్ద శంకరంపేట లోని నేతాజీ విగ్రహానికి ఆర్ వి ఎస్ స్వచ్ఛంద సంస్థ.. శ్రీ సరస్వతి శిశు మందిర్. బాధ్యులు.. ఆర్ఎస్ఎస్ బాధ్యులు పలువురు నాయకులు పూలమాలలు వేశారు.. .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామ ఉద్యమంలో దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోయ్యాయన్నారు.. భారతదేశ స్వాతంత్రం కోసం నేతాజీ ఆజాద్ హిందూ ఫౌస్ సంస్థను ఏర్పాటు చేసి దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన మహనీయుడని కొనియాడారు.. ఈ కార్యక్రమంలో పేట ఎస్ఐ శంకర్ .. మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్.. మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్.. ఆర్ వి ఎస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు గంగారెడ్డి.. ప్రధాన ఆచార్యులు వీరప్ప. ప్రబంధ కారిని సభ్యులు జంగం రాఘవులు బొడ్ల ప్రకాశం.. జిల్లా పర్యావరణ ప్రముఖ రవివర్మ.. ఆర్ఎస్ఎస్.. ఆర్ వి ఎస్



స్వచ్ఛంద సంస్థ బాధ్యులు జైహింద్ రెడ్డి సీతారామారావు.. బుగుడాల కృష్ణ. గాండ్ల సంగమేశ్వర్ హరి కిషన్ సత్యం. రాందాస్.. శిశుమందిర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

## బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభోత్సవానికి రావాలని హరీష్ రావుకు ఆహ్వానం అందజేసిన కాటా సునీత రాజు గౌడ్



రామచంద్రపురం మేజర్ న్యూస్: సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు గారిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్ రెడ్డి .వచ్చే నెల ఫిబ్రవరి రెండు న కాట సునీత రాజు గౌడ్ ఆధ్వర్యంలో అమీన్పూర్ లో బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి హాజరు కావాలని కోరారు.వారి తో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్,బిఆర్ఎవెస్ సీనియర్ నాయకులు రాజేష్ గౌడ్,బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్చార్జి రవి కిరణ్ రెడ్డి,యూత్ నాయకులు మానిక యాదవ్ ఉన్నారు.

## జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలకు ఫ్యాన్లు లైట్లు బహూకరించిన ఎర్రోళ్ల రవి



కొండాపూర్ మెజర్ న్యూస్ : కొండాపూర్ మండల పరిధిలోని తొగర్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్ పి హెచ్ ఎస్) కు ఆరు సీలింగ్ ఫ్యాన్లు, నాలుగు ట్యూబ్ లైట్లు. తన సొంత నిధులతో పాఠశాలకు బహుకరించారు ఈ సందర్భంగా %దీ=వా% నాయకుల ఎర్రోళ్ల రవి మాట్లాడుతూ రాబోయే ఎండాకాలం ను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు క్లాస్ రూముల్లో ఇబ్బంది కలగకుండా ఉండేందుకు తన వంతు సహాయంగా ఉచితంగా ఫ్యాన్లు ట్యూబ్ లైట్లు అందించడం జరిగిందని తెలిపారు. తాను చదువుకున్న పాఠశాలకు సహాయం చేయడం తనకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. పాఠశాలలో చదివే విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నతంగా ఎదిగి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాములు మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా కొనసాగుతున్న గ్రామసభలు



తూప్రాన్, మేజర్ న్యూస్: తూప్రాన్ మండల వ్యాప్తంగా గ్రామసభలు కొనసాగుతున్నాయి. గురువారం తూప్రాన్ మండలంలోని ఇస్లాంపూర్, గుండ్రెడ్డిపల్లి, యావపూర్ తదితర గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. చివరి రోజు కావడంతో జనాలు గ్రామసభలో పలు అర్జీల నిమిత్తం పోటెత్తారు. గ్రామసభలో పేర్కొన్న ఇంద్రమ్మ ఇల్లు ఇందిరమ్మ ఆత్మ భరోసా రేషన్ కార్డులు రైతు భరోసా పథకాలపైనే కాకుండా రైతు రుణమాఫీ, పింఛన్లు తదితర సమస్యలపై గ్రామంలో అధికారులను ప్రశ్నించారు. డిప్యూటీ తాసిల్దార్, స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్ గ్రామస్తులకు అర్థమయ్యే విధంగా నచ్చచెప్పారు. ఇంకా ఎవరైనా పథకాలు అందని అర్హులు ఉంటే ఈనెల 26 లోపు దరఖాస్తు చేసుకోవచ్చని, ఇది నిరంతర ప్రక్రియ అని ఆయన తెలిపారు. మొత్తం మీద మండల వ్యాప్తంగా ప్రజా పాలన గ్రామసభలు ప్రశాంతంగా ముగిసాయి.

# నిరుపేదలకే సంక్షేమ పథకాలు




తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని మూడవ రోజు గ్రామసభలు నిర్వహించి వార్డులలో ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా సంక్షేమ పథకాలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నటువంటి రేషన్ కార్డు నిరుపేద కుటుంబాలకే చెందుతాయని వార్డుల్లో అర్థమయ్యే విధంగా నచ్చని చెప్పారు, ఇంకా ఎవరైనా పథకాలు అందని అరువులు ఉంటే ఈనెల 26 లోపు దరఖాస్తు చేసుకోవచ్చని ఇది నిరంతర ప్రక్రియ అని మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, పేర్కొన్నారు, కార్యక్రమంలో మున్సిపల్ వాడు కౌన్సిలర్ అరుణ, డిప్యూటీ తాసిల్దార్ ప్రభుదాస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి నిరసన తెలిపే హక్కు ఉంది

● అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పథకాలు అందుతాయి :హుస్నాబాద్ గ్రామసభలో మంత్రి పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్, మేజర్ న్యూస్ : ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి నిరసన తెలిపే హక్కు ఉంటుందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో జరిగిన గ్రామ-సభలో ఆయన పాల్గొన్నారు. కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో మంత్రిగా తమ జోక్యం ఉండదని అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పథకాలు అందుతాయన్నారు.కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగేలా ప్రత్యేకంగా సాఫ్ట్వేర్ రూపొందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు రూ. 2 లక్షల రుణమాఫీ కానీ రైతులకు మార్చి నెలలో షెడ్యూల్ ప్రకటించి వారికి కూడా మాఫీ చేస్తామని మంత్రి పొన్నం తెలిపారు. ప్రజాపాలన సభల్లో ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తులు స్వీకరించి అర్హులను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే ఆ సమస్యలను పరిష్కరిస్తానని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలియజేశారు. అనంతరం పట్టణంలో పలు కులసంఘ భవనాలకు శంకుస్థాపనలు చేశారు. వీరితో సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి, ఆర్డీవో రామ్మూర్తి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి,ఎమ్మార్వో రవీందర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ అయిలేని అనిత, కౌన్సిలర్లు చిత్తారి పద్మ, సరోజన, వల్లపు రాజు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు కర్ణకంటి మంజులారెడ్డి,మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, కాంగ్రెస్ జిల్లా నాయకులు చిత్తారి రవీందర్ ఎండి. హసన్ పార్టీ కార్యకర్తలు, సంబంధిత అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## సీఎం ఫోటో పెట్టని ఎమ్మెల్యే మాకొద్దు..

- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలి
- పటాన్ చెరు లో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం.
- మహిపాల్ రెడ్డి డౌన్ డౌన్, గో బ్యాక్, సేవ్ కాంగ్రెస్ నినాదాలతో నిరసన చేపట్టిన కాంగ్రెస్ శ్రేణులు.
- పటాన్ చెరులో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తున్నాడంటూ ఆవేదన.
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేసీఆర్ ఫోటో తీసేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో పెట్టిన కాంగ్రెస్ కార్యకర్తలు.
- పటాన్ చెరు జాతీయ రహదారిపై కాంగ్రెస్ శ్రేణుల నిరసన





పటాన్ చెరు మేజర్ న్యూస్....పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆందోళన చేపట్టారు. ఇటీవల బొల్లారం మున్సిపాలిటీలో జరిగిన సంఘటనను నిరసిస్తూ, నిఖార్సైన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని నిరసనకు దిగారు. ఎమ్మెల్యేను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కోరుతూ పటాన్ చెరు పట్టణంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నుండి కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. జాతీయ రహదారిపై బైఠాయించి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి డౌన్ డౌన్.. సేవ్ కాంగ్రెస్ అంటూ కాంగ్రెస్ శ్రేణులు ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.





పట్టించుకోవడం లేదని, అన్నింటిలో బీఆర్ఎస్ నాయకులను ప్రాధాన్యత ఇస్తున్నాడని ఆరోపంచారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు.

అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో పెట్టాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. కార్యాలయంలో దూసుకెళ్తున్న కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. అయినప్పటికీ పలువురు కార్యకర్తలు లోపలికి వెళ్లి మాజీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోను పెట్టారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రజాపతినిధులు, నాయకులను నిర్లక్ష్యం చేస్తూ కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం సైతం ఇవ్వకుండా బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులతో కార్యక్రమాలు చేపడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన మహిపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి ఫోటో ఎందుకు పెట్టడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల బొల్లారం మున్సిపాలిటీలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. పనులు పూర్తికాకముందే హడావుడి చేసి ప్రారంభోత్సవాలు చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉంటూ పార్టీ అసలైన నాయకులు, కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వెంటనే చర్యలు చేపట్టాలన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణం పనులను పరిశీలించిన మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ :
నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలో సీసీ రోడ్ల నిర్మాణం పనులు చక చకా కొనసాగుతున్నాయి ఈ సందర్భంగా గురువారం మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సీసీ రోడ్ల నిర్మాణం పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ రెడ్డి సహకారంతో ఖేడ్ మున్సిపాలిటీ పరిధిలో ప్రజల అవసరాల కనుగుణంగా మౌలిక సదు-పాయాలకు కృషి చేస్తున్నామన్నారు. పనులను నాణ్యతగా త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్కు సూచించారు ఈ కార్యక్రమంలో నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే సంజీవరెడ్డి




నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామ పంచాయతీలో గురువారం ప్రజా పాలనలో భాగంగా గ్రామసభ కార్యక్రమంలో పాల్గొన్న ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్క పథకమందే విధంగా మ ప్రభుత్వం మరియు నేను కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు మరియు గత పది సంవత్సరాల నుండి ఏ ఒక్కరికి కూడా కొత్త రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదు గత ప్రభుత్వం కానీ మా ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే కొత్త రేషన్ కార్డులను జారీ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు వంటి పథకాలను ప్రజలకు అందివ్వడం జరుగుతుంది అని అన్నారు ఈ పథకాలను త్వరలోనే అమలు చేయబోతున్నామని ఎమ్మెల్యే అన్నారు గ్రామాలలో ప్రజలకు ఎలాంటి అవసరం ఉన్న నా దృష్టికి తీసుకొని రావాలని ప్రజలను కోరుతున్నాం అని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు అనంతరం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో తానికిచేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట ఎమ్మార్వో ఎంపీడీవో గ్రామ అధికారులు మరియు రమేష్ చౌహాన్ మాజీ ఎంపిటిసిలు పండరి రెడ్డి,మాణిక్యం గిరిధర్ చౌహాన్,శివ రెడ్డి, నగాభూషణ్ రెడ్డి, ఈ,సాయి రెడ్డి, ముంగే సుఖేందర్ రెడ్డి,ముంగె,నారాయణ రెడ్డి, రెడ్డి అంజి రెడ్డి, వాగ్గు హన్మంతు,బక్క రెడ్డి,మోహన్ రెడ్డి, ఈ, సంగారెడ్డి,గడ్డం లక్ష్మణ్, బెగారి ఎవన్ ,కొండ మాణిక్యం,రాములు మరియు పి.నాగి రెడ్డి,శంకర్ రెడ్డి, ఈ శివ రెడ్డి,నాగేష్,రాజు,మల్లేష్,ఉప్పరి శీను,ప్రకాష్, సంగాన్న,నర్సింలు,తదితర యువ నాయకులు అన%శీ%తసాగర్ గ్రామ ప్రజలు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు గురువారం నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల్ బాచేపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లు అధికారంలో ఉండి ఒకరికి కూడా రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదన్నారు అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేస్తాం అన్నారు ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజా ప్రతినిధులు పెద్దలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 19వ వార్డులో ప్రజా పాలనా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం..



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని 19 వ వార్డులో ఈరోజు గురువారం నాడు ప్రజా పాలన కార్యక్రమం వార్డు కౌన్సిలర్ నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వికరించడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరు, ప్రజా పాలన, గ్రామసభలలో రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా పతకాలకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో 10 సంవత్సరాల కాలం నుండి కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు అన్నారు. కాంగ్రెస్ పాలన అంటే ప్రజా పాలన, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వం సంక్షేమ పతకాలు అందుతాయాన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మనిపల్లి సత్యనారాయణ, సిడిసి చైర్మన్ గడీల రాంరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మెన్ పిల్లోడి విశ్వనాథం, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.